Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in


Head Office : D.No. 3-178, 5th Lane,
ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040
ANDHRA PRADESH, INDIA.

RNI APTEL /2006/17980
(REGISTRAR OF NEWS PAPERS FOR INDIA)
www.christavanaadu.com

Published from VISAKHAPATNAM | సంపుటి : 5 | సంచిక : 4 | ఎడిటర్ : వై.కనకరాజు | 2010 అక్టోబర్ 1-15 | పేజీలు : 8 | వెల : 5/-

**★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.**

**★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు**




*(గతసంచిక తరువాయి)*

సువార్తను ప్రకటించు వారెవరైనా.. 'వారిని గూర్చి వారు ప్రకటించుకుంటే వినేవారెవ్వరు? వారి కుటుంబస్థులే వారి మాటలను వింటారన్న నమ్మకం కూడా అనేకుల్లో ఉండదని చెప్పొచ్చు. కాబట్టి ప్రకటించువారెవరైనా నేటికి కొన్నివేల సంవత్సరాల క్రితం వ్రాయబడిన లేఖనాలను మనం ప్రకటిస్తున్నామని గుర్తెరగాలి.

ఆ లేఖనాలు ఇప్పటికీ కొత్తగా అనిపిస్తూ మానవ మనసుల్ని శాసిస్తున్నాయని ఎరుగుట మరి ముఖ్యం. ఆనాడు ఉన్న జ్ఞానం వారికెవరు నేర్పారు? వారిచే ఎవరు వ్రాయించారు? ఆలోచించండి!

ఒకప్పుడు లోకంలో గొప్ప జ్ఞానం అన్పించే పుస్తకాలెన్నో తర్వాతి దిన్నాల్లో వెలవెలబోవుట తెలిసిందే! నేడున్న శాస్త్రసాంకేతిక విజ్ఞానమటు వంటిది మరి. నేటి మానవ విజ్ఞానంలో ఒకనాడు గొప్ప గ్రంథాలుగా విలసిల్లినవెన్నో నేడు ప్రశ్నార్థకంగా మారుటా చూస్తున్నాం. కొట్టివేయు బడుటా చూస్తున్నాం. కాని బైబిలైతే నేటికీ తన ఉనికిని లోకానికి నిరూపిస్తూనే ఉందని గ్రహించ గలుగుతున్నాం. ఎందుకు బైబిలుకు అంతటి విశిష్టత అని అడిగితే అందున్న లేఖనాలు ఎన్నివేల సంవత్సరాల క్రితంవైననూ నేడున్న విజ్ఞానాన్ని అవి సవాలు చేసేవిగా కన్పించుటే అందుక్కారణం. నేడు శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో మనం తెలుసుకున్నవెన్నో ఆనాటిదినాల్లోనే ప్రభువు తనవారితో అలవోకగా మాట్లాడినట్లు మనం బైబిలు నందు కొత్త నిబంధనలో చూడగలం. ఆలాగుననే బైబిలు మొదటి భాగమైన పాత నిబంధనలలోనూ చూడగలం మచ్చుకు కొన్ని చూద్దాం.

చంద్రుడు స్వయం ప్రకాశకుడు కాడని, సూర్యుని వెలుతురు గ్రహించి దానిని భూమిపైకి వెన్నెలలా పంపు అద్దంలాంటి వాడని శాస్త్రం ప్రకటించింది. దాన్ని బట్టి సూర్యుడు ప్రకాశించకపోతే చంద్రుని పని సరి అని తెలుసుకున్నాం..

రాత్రివేళ ప్రకాశంలేని చంద్రుని ఊహించండి! అంతా చీకటే కదా. ఈ విషయమై ప్రభువు ఏమంటున్నారో చూస్తే ఆశ్చర్యమే కలగాలి. ఎందుకంటే ప్రభువు అలా అని నేటికి వేలాది సంవత్సరాలు గడిచాయి. ప్రభువేమన్నారో చూద్దాం...

**★ చీకటి సూర్యుని కమ్మును, చంద్రుడు కాంతి ఇయ్యడు.**

ఆశ్చర్యం! ముమ్మాటికిని పైమాట ఆశ్చర్యకారణమే సుమా! 'ప్రభువైన యేసుక్రీస్తు తానే సృష్టికర్తనని పై లేఖనం ద్వారా చెప్పకనే చెప్పారని గ్రహించాలి. సృష్టించినవారే తాము సృష్టించిన వాటిని గూర్చి చెప్పగలరు. ఇతరులు చెప్పలేరు.' కాబట్టి ప్రభువైన యేసుక్రీస్తును సృష్టికర్తయని మనం భావించుట ముమ్మాటికి ఆశీర్వాదకరమే. ఇంకొకమాట చూద్దాం....


**★ నీవు ఒక వెంట్రుకనైనను తెలుపుగాగాని, నలుపుగాగాని చేయలేవు.**

నిజమే కదా! మానవవిజ్ఞానం ఎన్ని రకాల ఔషధాలు కనిపెట్టినను మన వెంట్రుకలను 'శాశ్వతంగా' నలుపుగాని తెలుపుగాని చేయలేకున్నాయి. ఎన్నో కనిపెట్టిన మనం ఈ మాత్రం కనిపెట్టలేమా అన్పించవచ్చు. కనిపెడతాం అనుమాట క్రైస్తవులు నమ్ముటకు ఆస్కారం లేదు. ఎందుకంటే మనం చేయలేమని ప్రభువు చెప్పారు కాబట్టి. ఆశ్చర్యకర విషయాలతో కూడిన శాస్త్రపరిజ్ఞానం నేడు ఎంత అభివృద్ధి చెందినను ఈ విషయంలో ఏమీచేయలేక చేతులెత్తేసినట్లు చూస్తున్నాం. ఇది కాదనలేని నిజం.శాశ్వతంగా వెంట్రుకలను తెలుపు, నలుపులోకి మార్చలేకున్నాం. ఎందుకంటే అలా మనం మార్చలేమన్న

2లో

**North East West South**

### మానవ వనరుల జాతీయ మండలి ఏర్పాటుచేయనున్న మన్మోహన్




వైద్య, ఆరోగ్యరంగానికి సంబంధించి ప్రత్యేకంగా ఒక మానవ వనరుల జాతీయ మండలిని ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు ఉద్దేశించిన బిల్లును త్వరలో పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నట్లు ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రకటించారు.

## రాష్ట్రానికి 24 రైళ్లు



రైల్వే చరిత్రలోనే అరుదైన సంఘటన హైదరాబాద్‌లో జరిగింది. ఒకేసారి నాలుగు రైళ్లను సీఎం రోశయ్య, కేంద్ర రైల్వేశాఖ సహాయమంత్రి మునియప్పలు పచ్చజెండాలను ఊపి ప్రారంభించారు. 2010-11 రైల్వేబడ్జెట్‌లో రాష్ట్రానికిమంజూరైన 24 రైళ్లలో 4 ప్రారంభ మయ్యాయి. మిగిలిన వాటిని కూడా సంవత్సరం చివరినాటికి ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు.

### అబ్దుల్ కలామ్‌కు కెనడా గౌరవ డాక్టరేట్



భారత మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలామ్‌కు కెనడాకు చెందిన వాటర్లూ విశ్వవిద్యాలయం డాక్టర్ ఆఫ్ ఇంజినీరింగ్‌గా పేర్కొంటూ గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది.

## ప్రతిభా పురస్కార్ అవార్డులు

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అమలులో అత్యంత ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి రాష్ట్ర గ్రామీణాభివృద్ధిశాఖ ప్రతిభా పురస్కార్ అవార్డులను ప్రకటించింది. 7గురు కలెక్టర్లతో పాటు మొత్తం 135 మందిని ఎంపికచేశారు.

## వార్షిక బడ్జెట్ కరదీపిక విడుదల



వార్షిక బడ్జెట్ రూపకల్పన ప్రక్రియపై కేంద్ర ఆర్థికమంత్రి ప్రణబ్‌ముఖర్జీ కరదీపికను విడుదల చేసారు. అత్యంత రహస్యంగా జరిగే బడ్జెట్ తయారీ విధానంపై ప్రభుత్వం కరదీపికను విడుదల చేయడం ఇదే తొలిసారి. 216 పేజీలతో ఈ కరదీపికలో బడ్జెట్ తయారీని సమగ్రంగా వివరించారు.

### రాహుల్‌దే ప్రథమస్థానం !



కామన్‌వెల్త్ క్రీడలకు బ్రాండ్ అంబాసిడర్‌గా రాహుల్‌గాంధీ ఉంటే బాగుండేదని అసోచామ్ దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో విద్యార్థులు తెలిపారు. తర్వాతి స్థానాన్ని సచిన్ టెండుల్కర్ దక్కించుకొన్నారు. 3వ స్థానంలో అమీర్ ఖాన్ నిలిచారు.

### ప్రపంచంలోనే తొలిసారిగా కృత్రిమ గుండె

ప్రపంచంలోనే తొలిసారిగా ఇటలీ వైద్యులు 15ఏళ్ల బాలుడికి శాశ్వతమైన కృత్రిమ గుండె ఇంప్లాంట్‌ను అమర్చారు. దీంతో అతను పాతికేళ్ల పాటు సాధారణ జీవితం గడిపే అవకాశం ఉందని డాక్టర్లు తెలిపారు.

## విద్యారంగంలో కొత్త కోర్సులు!


మూడేళ్ల డిగ్రీతో పాటు బీఈడీని కూడా పూర్తిచేసే విధంగా కొన్ని విశ్వవిద్యాలయాలు కోర్సులను ప్రవేశపెట్టనున్నాయి. 3+1 విధానంలో ఈ కొత్త కోర్సులు ఉంటాయి. కేంద్ర మానవ వనరుల శాఖామంత్రి కపిల్ సిబాల్ నేతృత్వంలో జరిగిన కేంద్రీయ విశ్వ విద్యాలయాల ఉపకులపతుల సమావేశంలో ఈ మేరకు అగీకారం కుదిరింది. 2011 జూలై నుంచి ఈ కోర్సులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.

## ఇంధన రంగమే కీలకం : ఒబామా



ఉద్యోగాల కల్పనకు, సుదృఢ ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి పరిశుద్ధ ఇంధన రంగం కీలకమని, రానున్న కాలంలో చక్కని వృద్ధికి అవకాశం ఉన్న ఈ రంగంలో భారత్, చైనా, జర్మనీల వంటి దేశాలు పురోగమిస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా అన్నారు.

**★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము**




(మొదటిపేజీ తరువాయి)

మాటలు ప్రభువు పలికారు కాబట్టి క్రైస్తవులకంత నమ్మకం. కాబట్టే సృష్టితోబాటు మానవుల్ని కూడా సృజించినవానిగా ఆయనను మనం నమ్ముతున్నాం. శరీరాన్ని చేసిన వానికేగా శరీరతత్వాన్ని గూర్చి తెలిసేదనే వాదననుబట్టి మానవుల్ని సృష్టించిన సృష్టికర్తగా ప్రభువైన యేసుక్రీస్తును ఘనపర్చుట మనకాశీర్వాదకారణం. ఎందుకంటే ఆయన మాటలు శాశ్వతం.

**★ ఆకాశమును భూమియు గతించునుగాని నామాటలు ఏమాత్రమును గతింపవు**

ప్రియమైన దేవునివారలారా! మనప్రభువైన యేసుక్రీస్తును గూర్చి మహిమకరంగా వర్ణించుటకు మనం ఏపాటివారం. ఆయన కృప లేనిదే మనమేమి చేయలేం. బైబిలునందు ఆయన ఎన్ని మహిమలు కనబర్చారో తెలియనివారం కాము. మనం ఆయనగూర్చి చేసిందేమైనా ఉందంటే అది ఆయన మనకోసం చేసిందాంట్లో అణువంతమాత్రమేనని గ్రహించుకుందాం అది మనకు మేలు!

ఆయన తన మహిమను మరెవరికిని ఇచ్చువారుకారు. మహిమా, ఘనతా ప్రభావములు ఆయనకే చెల్లును. మనం నిమిత్తమాత్రులం. ఆయనను గూర్చి లోకాన ప్రకటించుటకు ఆయనచే ఆజ్ఞను పొందిన వారం మాత్రమే. ఆయన జతపనివారం. అనేకులకు పరిచారకులం.

**★ నా మహిమను మరి ఎవరికిని నేనిచ్చువాడను కాను.**

ప్రియులారా! ప్రభువుకోసం అది చేస్తున్నాం ఇదిచేస్తున్నాం మనంత గొప్పవారెవరూ లేరు అనుకుంటున్నారేమో! ఆయన తనకు మహిమ రావాలని మనచేత ఆ కార్యాలు చేయిస్తున్నారని గ్రహించుకుందాం. మనకే ఆ మహిమ అనుకుంటే అది అహంభావమే అవుతుంది సుమా! అటు వంటివారు ప్రభువుచే మొత్తబడతారని లేఖనం స్పష్టంగా చెప్తుంది. జాగ్రత్తపడండి. మనం ప్రభువు పరిచర్యలో ఆయనచే వాడబడే సాధనాలమని గుర్తించుకుందాం. 'మహిమోన్నతుడైన' ప్రభువుకే మహిమ వచ్చేట్లు మన జీవితాలను మలచుకొందాం. ప్రభువైన యేసుక్రీస్తు మనకటువంటి సహాయం దయచేస్తూనే ఉన్నారు, ఉంటారు.

**★ దేవుని వాగ్దానములు ఎన్నియైనను అన్నియు క్రీస్తునందు అవునన్నట్టుగానే యున్నవి. గనుక 'మనద్వారా' దేవునికి మహిమ కలుగుటకై అవి ఆయనవలన నిశ్చయములై యున్నవి.**

అన్నీ ఆయనవలనే మనలో జరుగుచున్నాయి కాబట్టి వాటితో మనం ఆయన కోసం చేసిందెంత? ఆయన మనయందు నిశ్చయం చేసినంతైనా మనం మన బ్రతుకుకాలంలో చేసి ముగించి ఆశీర్వదింపబడాలి. దేవుడు మనకట్టి సహాయం దయచేయును గాక. ఆమెన్



## సహోదరి వివేకవతి. జో గార్కి క్రైస్తవనాడు అభినందనలు

'రాష్ట్రస్థాయి ఆంధ్ర క్రైస్తవ కవి సమ్మేళనం, సన్మానం' కార్యక్రమంలో సన్మానించబడిన సహోదరి వివేకవతి జో గార్కి క్రైస్తవనాడు అభినందనలు తెలియజేస్తుంది. క్రైస్తవనాడు పాఠకులకు సహోదరి వివేకవతి జో రచనలు సుపరిచితమే. నేడు ఆమె రాష్ట్ర వ్యాప్త కవి సమ్మేళనం సన్మానం కార్యక్రమంలో పాల్గొని సన్మానానికి పాత్రురాలై గౌరవించబడుట దేవుడు ఆమెయందు చూపిన కృప. రాబోవు రోజుల్లోను సహోదరి వివేకవతి జో గారి మరిన్ని రచనలతో క్రైస్తవులకు ఆధరణగా వర్థిల్లాలని, ప్రభువు కృప ఆమెకు తోడై దేవుని సేవను దశదిశలా వ్యాప్తిచేయుటకు ఆమెను బలంగా వాడుకోవాలని ఆకాంక్షిస్తూ... ఆమెకు మరోసారి మా అభినందనలు తెలియజేస్తున్నాం.

---



అదే వేదికపై మన ఎడిటర్ బ్రదర్ వై. కనకరాజు సన్మానానికి పాత్రుడై సన్మాన పత్రంతో సత్కరించబడ్డారు. దేవుని గూర్చి ఆయన తాను రచించుటయే గాక అనేకమంది రచయితల రచనలను క్రైస్తవనాడులో ప్రచురిస్తున్నారు. సామాన్యులుగా లోకంలో గుర్తించబడినటువంటి మరనేక మంది రచనలను క్రైస్తవనాడులో ప్రచురిస్తూ ప్రోత్సహిస్తున్నారు. అందుకు 'దేవునికి స్తోత్రము'. క్రైస్తవనాడు ద్వారా మాత్రమే గాక అనేక సేవా పరిచర్యల ద్వారా ఆయన దేవునిలో మరింత విస్తరించులాగున పాఠకులందరూ తమ తమ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుంచుకోమని మనవి చేస్తున్నాం. *-క్రైస్తవనాడు స్టాఫ్, సహకారులు & ఫ్యామిలీ*

---



అమ్మమ్మ యశోద , తల్లి విజయల మధ్య అభిషేక్



తండ్రి దానియేలు

## జన్మదిన శుభాకాంక్షలు నల్ల అభిషేక్

విజయనగరం సిమ్స్ సంఘ అసిస్టెంట్ పాస్టర్ డానియేలు కుమారుడు నల్ల అభిషేక్ పుట్టినరోజు వేడుక అక్టోబర్ 3 జరిగింది. సంఘ కాపర్లు, కుటుంబస్థులు పాల్గొని బాలుని దీవిస్తూ ప్రార్థించారు

# యేసు మాస్టారు – దుడుకు శిష్యుడు

(గత సంచిక తరువాయి...)

__4.త్యాగం:__ పేతురు అడుగుచున్నాడు- ప్రభువా మాకేమి కలుగును? సమస్తమును విడిచి వెంబడించువారికి ఇహమందు హింసలతోపాటు నూరంతలు ఫలము; రాబోవు లోకమునందు నిత్యజీవము (మత్తయి 19:27-29). త్యాగానికి నిజమైన ఫలితము ఎరిగినవాడు గనుకనే 'బంగారమునకు కలుగు అగ్నిపరీక్ష దానిని శుద్ధి చేస్తుందని దానికంటే విలువైన విశ్వాసజీవితము, శోధనలచేత పరీక్షించబడి నిలిచినప్పుడు ప్రభువుద్వారా మెప్పును, మహిమను, ఘనతను పొందునని స్పష్టంగా తెలియజెప్పాడు. (1పేతురు 1:7)

__5. ప్రేమించుట:__ ప్రభువు పేతురునకు ప్రేమయను శ్రేష్టమగు దైవలక్షణమును కూడా నేర్పించెను. పేతురు ప్రభువును ప్రేమించెను.

గొర్రెలకు నిజమైన కాపరియగు యేసుని గూర్చి ప్రజల యెదుట ఆయన ప్రేమను, సత్యమును ప్రకటించాడు. తుదకు హత సాక్షిగా తలక్రిందులుగా సిలువ వేయబడెనని మనము ఎరుగుదుము.

__6. ధైర్యము:__ ప్రభువు మరణ సమయములో ఆయననెరుగనని ముమ్మారు బొంకిన పేతురు తుదకు స్థిరపడి తన నిత్య మహిమకు క్రీస్తునందు మిమ్మును పిలిచిన సర్వకృపానిధియగు దేవుడు, కొంచెము కాలము మీరు శ్రమపడిన పిమ్మట తానే మిమ్మును పూర్ణులనుగా చేసి స్థిరపరచి బలపరచునని సందేశమిచ్చాడు (1పేతురు 5:10)

పేతురు సామాన్యుడగు జాలరి, సమస్తమును విడిచి యేసును వెంబడించాడు. తొందరపడి మాట్లాడేవాడిగానున్నాడు. అయినా ప్రభువునొద్ద నేర్చుకొన్నాడు. యేసును దేవుని పరిశుద్ధునిగా గుర్తించాడు. నీటిపై నడిచిన యేసును చూసి ఆయన యొద్దకు వెళ్లుటకు నీళ్ళమీద నడిచాడు. యేసు అక్రమకారులలో ఒకనిగా ఎంచబడు నిమిత్తము కత్తిని చేతపట్టాడు, ఆయనను ఎరుగని ముమ్మారు బొంకాడు, తుదకు ప్రభువునే విడచి పారిపోయాడు. కాని నేర్చుకొన్నాడు, పశ్చాత్తాపపడ్డాడు, ప్రభువును ప్రేమించాడు. ప్రభువు ఈ భూమిమీద శరీరధారిగా నుండి దేవుని రాజ్యసువార్తను ప్రకటించిన సమయములో ప్రభువుతో అతి సమీపముగా నివసించాడు. యేసు ప్రార్థించిన స్థలములలో, అద్భుతములు జరిగించిన చోట్లనెల్లా ఆయనకు దగ్గరగా నుండి నేర్చుకొన్నాడు.

తండ్రి వాగ్దానం చేసిన పరిశుద్ధాత్మను పొందాడు. వెండి, బంగారములు తన యొద్ద దాచుకొనలేదుగాని యేసు నామమున బలము కలిగి దేవుని వాక్యమును బోధించాడు. ఇంచుమించు మూడు వేలమంది ఒకే పర్యాయము మారు మనస్సును, బాప్తిస్మమును పొందారు. కుంటివారు నడిచారు. విద్యలేని పామరుడు ప్రజలను మరి ముఖ్యముగా శాస్త్ర జ్ఞానులను ఆశ్చర్యానికి గురిచేసాడు. ప్రభువును మహిమ పరిచాడు.




బ్రదర్ జె. ఫిలిప్

ప్రియులారా మీకు బోధకుడు ఎవరు? ప్రభువు బోధకునిగా కల్గిన పేతురు ఆయనను వెంబడించి సత్యమును నేర్చుకొన్నాడు. దేవుని వాక్యప్రకారము జీవించువారు మాత్రమే ఇతరులకు తామెరిగిన సంగతులను నేర్పగలరు. దేవుని వాక్యమును ధ్యానించి, ప్రభువునొద్ద నేర్చుకొనగలము. ప్రభువే బోధకుడైతే దుడుకు శిష్యులు కూడా క్రీస్తు నామమున విజయ దుంధుభి మోగించగలరు.

యెహోవాయందు నమ్మకముంచువాడు వర్థిల్లును-బైబిల్

SAHITHI CERAMICS

ALL WALL & FLOOR TILES



SANITARY WARE

#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16

Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15

క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

వివరాలు సంపూర్ణంగా తెల్సుకొనేందుకు సంప్రదించండి!

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,250/- |
| CENTRE PAGES | 5,000/- | 2,500/- | 1,250/- |
| REAR PAGE | 8,000/- | 4,000/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 4,500/- |
| CENTRE PAGES | 8,000/- | 4,000/- | 2,000/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,000/- |

ఫోన్స్ : 9346960601, 9490266640, 9292006116

Syam Thota (TSR) యెహోవాయందు నమ్మకముంచువాడు వర్థిల్లును-బైబిల్

Sahithi Jewellers

BODWIN COMPLEX, SHOP NO. : 6

D.NO. : 25-8-270, NEAR READING ROOM,

VISAKHAPATNAM -530 001

Phone : 0891-6588102, Mobile : 8019465576

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి : 5 సంచిక : 4 1-15 అక్టోబర్, 2010

★ ★ ★

# ఇచ్చుట దైవత్వం

మీ ఈవిని ఆపేక్షించి ఇచ్చుటను గూర్చి నే చెప్పట్లేదు. మీరు మరింత ఆశీర్వదించబడాలని నేనెంతో కోరుతూ ఇచ్చుటలో మీరందరూ ఎంతో వర్థిల్లాలని ఆపేక్షిస్తున్నా. అందుక్కారణం ఒక్కటే 'ఇచ్చుటన్నది దైవత్వం'. దేవుడు మనల్ని ఎంతో ప్రేమించారు. మనల్ని బట్టే లోకాన్నీ ప్రేమించారు. మనమే లేకుంటే ఈ లోకంతో ఆయనకేం పని? ఆలోచించండి! ఈ లోకము, అందున్న సమస్తాన్ని మనకోసం చేసి మనల్ని దానికి అధిపతులనుగా చేసిన దేవుని ప్రేమను ఏమని వర్ణింపగలం? వర్ణించేందుకు ఈ మాటలూ... చేతలూ చాలవు. అనేక సంభ్రమాశ్చర్యాలకు నిలయమైన ఈ లోకాన్ని మనకు ఆయన ఉచితంగానే ఇచ్చారు. మనకు ఈ లోకంలో ఉన్నవన్నీ ఎంతో అవసరమని ఇప్పుడు మనం తెలుసుకుంటున్నాం. మనం పుట్టక మునుపే అవి మనకవసరమని తెలిసి, వాటిని సృజించిన ఆయన తండ్రిప్రేమ ఎట్టిదో అందరూ ఎరగాలి. మన అవిధేయతను బట్టి ఆయన తన ప్రియ కుమారున్ని ఈ లోకానికి పంపి మన నిమిత్తం ఆయనకు ప్రాయశ్చిత్తం చేసారు. ఇది లేఖన సత్యం. తద్వారా మనల్ని రక్షించారు. అట్టి స్థితిలో కూడా దేవుడు మనల్నేమీ అడగలేదు. బైబిల్లో కొందర్ని కొన్ని విషయాలు దేవుడు అడిగినట్లు చూడగలం. అందులో కూడా ఆయన మన మేలునే కోరారు. సృష్టి అంతా కూడా దైవత్వాన్ని పుణికిపుచ్చుకొని మనల్ని ఏమీ అడగక, మనకోసం ప్రతీదీ ఇస్తూనే ఉంది. సృష్టికి తెలిసింది 'ఇచ్చుటన్న దైవత్వం.' ఆయనకు స్వరూపాల మైన మనలో ఎందరికి తెల్సు ఇచ్చుటంటే? ఇచ్చుటలో ఉన్న హాయి నెరిగినవారే ఈ లోకంలో సుఖసంతోషాలతో శాంతి సమాధానాలతో వర్థిల్లగలరు. అందుకు వారికి ఈ లోకంలో ఏమీ ఉండక్కర్లేదు. వారిని ఈ లోకంలో కనిన దేవుడు వారి హృదయాల్లో ఉంటే చాలు! ఆ దేవుని గురించి వారు నిత్యం ఎరుగుతూ, తామెరిగినదాన్ని ఆచరిస్తేచాలు. అందుకు మనందరికి దేవుడు చూపిన సుళువైన మార్గం 'బైబిలు ధ్యానం.' అది చేస్తేచాలు 'ఇచ్చుటన్న దైవత్వాన్ని' మనలో పరిపూర్ణంగా నింపుకోగలం. అందుకు మనకు సహాయకులు మన ప్రభువైన యేసుక్రీస్తువారే. 'దేవునికి స్తోత్రము'.

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

వై.కె.

గమనిక : మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలని గమనించగలరు.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

CHRISTAVANAADU ON LINE A/C Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsh Nagar Branch, Visakha-530 040.

సం॥ చందా రూ. 200/-లు. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు ఉచితం! చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాధ్యత వహించలేం. పాఠకులిది గమనించి సహకరించగలరు. -ఎడిటర్. సంప్రదించండి : 9490266640, 9346960601.

## జర్నలిస్ట్ లేక రచయిత ఏం వ్రాయాలి? ఎలా ఉండాలి?

క్రైస్తవనాడు పాఠకులకో సదావకాశం!

**మీ అభిప్రాయాలు మాతో పంచుకోండి! వాటిని తదుపరి సంచికల్లో ప్రచురిస్తాం.**

సమాజానికి మేలుకలిగించే రచనలతో... అనేకులకు మాదిరి అన్పించే విధంగా జీవిస్తున్న మీకు తెలిసిన జర్నలిస్టులు, రచయితలను గురించి తెలియజేయండి. మీ వివరణలతోబాటు మీ ఫోటో పంపండి. వీలుంటే వారి ఫోటోలను కూడా పంపగలరు. ప్రచురించబడిన ప్రతి వివరణకు ప్రోత్సాహ కానుకగా రూ.500/-లు పంపబడతాయి. క్రైస్తవనాడు మరింత విస్తరించేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోమని కోరుతున్నా.

**మీకో 'అద్వితీయ జర్నలిస్ట్'ను త్వరలో పరిచయం చేస్తా!** -ఎడిటర్

## దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 76

| బైబిల్ | × | సైన్స్ |
|---|---|---|
| దేవుని మాట | | శాస్త్రజ్ఞుల మాట |



- వై.ఎల్. రవిరాజు

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.**

భూమ్మీద పుట్టిన ప్రతీమనిషికి కొంత వయస్సునుంచే ఆలోచించే గుణం మొదలౌతుందని మనకు తెలుసు. కొందరికైతే ఎంత వయస్సు వచ్చినా ఆలోచించే విధానం మాత్రం తక్కువగానే ఉంటుంది. మరికొందరిలో చిన్న వయస్సు నుంచే ఆలోచించే తీరు ఉంటుంది. అది లోకాన్ని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. దీనికి కారణం వారి మెదడులో గల కణాల సంఖ్య అధికంగా ఉండుటయేనని, తద్వారా వారికి ఆలోచించే విధానం రెట్టింపు స్థాయిలో ఉంటుందని శాస్త్రవేత్తలు చెప్తుంటారు. మనిషిలో ముఖ్య భాగమైన మెదడును గూర్చి ఇప్పటికీ పరిశోధనలు సాగుతూనే ఉన్నాయి. భూమ్మీద పుట్టిన వారిలో ఆలోచన విధానం నూటికి ఐదు నుంచి ఏడు శాతమేనని శాస్త్రవేత్తలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. అత్యధికంగా పది శాతం మాత్రమే ఆలోచించగలరని వారి పరిశోధనల ద్వారా తెలిపారు. ఇలా ఆలోచించేవారు కూడా తక్కువేనని చెబుతున్నారు. దీన్ని బట్టి చూస్తే... మనిషి తన ఆలోచనా విధానం పూర్తి స్థాయిలో వినియోగించుట లేదని అర్థమౌతుంది. మనిషి 10 శాతం మాత్రమే ఆలోచనా మేథశక్తులను వినియోగించి ఎన్నో అద్భుతాలు చేయుట చూస్తున్నాం. అదే పూర్తిగా అంటే 100 శాతం మేర తన మేథాశక్తిని వినియోగిస్తే..? ఆలోచించుటకే అతి కష్టంగా ఉంది కదూ! ఈ 10 శాతం ఆలోచనలోనే మంచి కార్యాలు ఎన్నైతే ఉన్నాయో అంతకు సరితూగేలా చెడు కార్యాలు కూడా ఉన్నాయనుట నిస్సందేహం. అది సత్యదూరం కాదు. అందుకు ఆధారాలు కావాలా? అయితే చదవండి...

మొన్నటివరకు ప్రపంచంలోనే అతి పెద్దవైన కట్టడాలు అమెరికాలోని ట్విన్ టవర్స్. ఈ రెండు టవర్స్‌ను కట్టుటకు ఎంతో ప్రయాసపడియుంటారు. ఇంజినీర్స్, ఆర్కిటెక్చర్స్, ఆ దేశ అధ్యక్షులు ఇంకా ఎంతోమంది కూలీలు, మరనేకవిధాల సాంకేతిక పరిజ్ఞానవంతులు పాల్గొనే ఉంటారు. ఆ రెండు టవర్లకోసం ఎంతో శ్రమించే ఉంటారన్నది నిర్వివాదం. వారి ఆలోచనలకు ప్రతిరూపమే ఆ ట్విన్ టవర్స్. ప్రపంచంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచినవి ఆ కట్టడాలు. వారి ఆలోచనా శక్తి వాటిని నిర్మించుటకు పూనుకొంటే, కొందరి ఆలోచన మాత్రం దానిని కూల్చుటకు వినియోగించారు. చివరకు వాటిని ఆ దేశ విమానాలతోనే ఢీకొట్టించి కూల్చేశారు. ఇది కడుశోచనీయం. విచారకరం. ఆలోచనలు మనల్ని ఎలా నడుపుతాయో చూసారు కదా! ఇప్పుడైన నమ్ముతారుగా.

కొందరి ఆలోచన అభివృద్ధికి నాంది పలికితే మరికొందరి ఆలోచన పతనానికి మూలరాయి అవుతుంది. ఆ కట్టడాలు కూలిపోయినప్పుడు ఎంతోమంది బాధపడ్డారు. అలాంటి కట్టడాలు ఇక ఉండవేమోనని తలంచినవారు లేకపోలేదు. గాని కట్టలేదా? దాన్ని తలదన్నేలా అనేక కట్టడాలు నిర్మించారు. అంటే కట్టడాలు నిర్మించొచ్చు. గాని ఆ కట్టడాల్లో నలిగిపోయి, మాడిపోయి, కొందరైతే గుర్తుపట్టలేనటువంటి స్థితుల్లో ఉన్న మనుష్యుల సంగతి ఏంటి? వారిని మళ్ళీ ఎవరైనా నిర్మించగలరా? ఎప్పుడూ ఆ కట్టడాలను గురించే మట్లాడుకున్నారే గాని ఆ ప్రమాదంలో ప్రాణాలు విడిచినవారి గురించి వారి కుటుంబ సభ్యులే తప్ప మరెవ్వరైనా పట్టించుకున్నారా అంటే లేదనే చెప్పాలి. ప్రతి సంవత్సరం అది కూలిన దినాన ఓ నిముషం మౌనం పాటించుట తప్ప ఈ ప్రపంచం వారిని గుర్తుంచుకున్నదంటే నమ్మబుద్ధికాదు. దేవుడు తన ఆలోచనతో ఎంతో సుందరంగా మనిషిని రూపుదిద్ది భూమ్మీదకు పంపితే ఆ మనిషిని ఆయుధంగా మార్చి మానవబాంబుగా తయారు చేస్తున్నారు. దేవుని కోసం మనిషి బ్రతకాలన్నది దేవుని ఆలోచన. గాని ఆ మనిషినే మారణహోమానికి ప్రతిరూపంగా మారుస్తున్నారు. ఇది ఎంతవరకు న్యాయం? ఒకసారి ఆలోచించండి. తాను నిలబడి మరో నలుగురికి మంచి చేయాల్సినదిపోయి, తాను పోతూ నలుగురిని తీసుకుపోవాలన్న దుర్మార్గపు ఆలోచన ఎంతవరకు సమంజసం? అది దైవచిత్తమా?! ఎన్నటికి కాదు, కానేరదు. దేవుడు మనలను బ్రతికిస్తున్నది మన తోటివారిని దేవునిలో బ్రతికించాలని. అది గ్రహించండి. లేకుంటే దేవుని దగ్గర ఎవరికైనా శిక్ష తప్పదు. అది భూమీపై కొంతైతే చనిపోయిన తర్వాత అనంతమని బైబిలు చెప్తుంది. జాగ్రత్త సుమా! మనం భూమ్మీద తప్పుచేస్తే కొంత కాలమే శిక్ష. మధ్యలో మంచివారిగా జీవిస్తే గుర్తించి విడుదల చేస్తుంటారు. గాని దేవుని దగ్గర విడుదల అనేదే ఉండదు. అనంతకాలం నిత్యనరకాగ్నిలో మండుట ఖాయం. గమనిస్తారు కదూ.

గమనిక: మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు.

★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం! పాఠకులిది గమనించగలరు. అందుకై తదుపరి సంచికలు ఫాలో అవ్వండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్, డిజైనింగ్ : వై.ఎల్. రవిరాజు


*లోకోక్తి :*
సోమరులకు అడవిలోకూడా కలపదొరకదు.

ఇప్పుడు వెబ్‌సైట్‌లో... క్రైస్తవనాడు
www.christavanaadu.com
ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవనాడును చదివేందుకు ఇప్పుడు వీలుంది. కాబట్టి మీ వారికి ఈ వెబ్‌సైట్‌ను పరిచయం చేస్తే దేవుని వాక్యంలో బలంగా ఎదిగేందుకు ఓ స్నేహితునిలా ఉంటుందన్నది మా నమ్మకం. పరిచయం చేస్తారుకదూ..!

త్వ ర లో!
క్రీస్తును ప్రకటించువారు పోలీస్ స్టేషన్లు, కోర్టులు, జైలులకెళ్ళొచ్చా..?! లేఖనాలనుకూలంగా.. వివరణలు

# దిగ్విజయమైన రాష్ట్ర స్థాయి ఆంధ్ర క్రైస్తవ కవి సమ్మేళనం, సన్మానం

## (చిత్రమాలిక)



డా. ఎన్. జయకుమార్ రావు రచన 'మనసు లోతుల్లోకి దూరి...' పుస్తకావిష్కరణలో పాల్గొన్న ప్రముఖులు



స్థానిక కళాభారతి ఎ.సి. ఆడిటోరియంలో వేదికపై ఆశీనులైన ప్రముఖులు



రెవ.పురుషోత్తమ ఛౌదరి ట్రస్ట్‌ను ప్రారంభిస్తున్న రాష్ట్ర మంత్రి మాణిక్య వరప్రసాద్, స్థానిక ఎం.ఎల్.ఎ.ద్రోణంరాజు శ్రీనివాస్, ఎ.ఎం.జి. డైరెక్టర్ అరుణ్‌కుమార్ కె. మహంతి, డా.ఎన్. జయకుమార్ రావు, ప్రముఖ సినీ సంగీత దర్శకులు వందేమాతరం శ్రీనివాస్, రెవ.డా.దాస్‌బాబు.

***అక్టోబర్ 1,2 విశాఖ :*** స్థానిక వైయంసిఎలో రాష్ట్ర స్థాయి ఆంధ్రక్రైస్తవ కవి సమ్మేళనం, సన్మానం కార్యక్రమాన్ని డా.ఎన్. జయకుమార్ రావు ఘనంగా జరిపారు. రాష్ట్రవ్యాప్తంగానున్న సుమారు 100 మంది కవులు, రచయితలు పాల్గొని తమ కవిత్వాలను రచనలను వినిపించారు. వారందరికి కావాల్సిన సదుపాయాలు వైయంసిఎలో డా.ఎన్. జయకుమార్ రావు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి వైయంసిఎ మరియు ఎఎంజి సంస్థల డైరెక్టర్ డా.అరుణ్‌కుమార్ కె. మహంతి సహకరించారు. పాల్గొన్న కవులు రచయితలకు సన్మానాలు చేసి మెమొంటోలు బహూకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ నిర్వాహకులు చేసిన ఏర్పాట్లను కొనియాడారు. బ్రదర్ బి.ఎస్. రాజు కార్యక్రమంలో ఓ భాగమైయ్యారు. ఇందులో భాగంగానే డా.ఎన్. జయకుమార్‌రావు రచించిన 'మనసు లోతుల్లోకి దూరి...' పుస్తకావిష్కరణను గావించారు. ఆయనను ఘనంగా సన్మానించారు. వక్తలు మాట్లాడుతూ ఆయనపై తమకున్న గౌరవాన్ని వ్యక్తపర్చారు. 76 ఏండ్ల వయస్సులోనూ ఆయన క్రైస్తవ సాహిత్యంకై పడుతున్న ప్రయాసను అందరూ కొనియాడారు.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

**ముత్యాల సరాలు** | **పేదలను ప్రేమించు**

నేను చూశాను ఆకలితో అల్లాడి మర్రిచెట్టు క్రింద మరణించిన ముసలివాణ్ణి, వంతెన క్రింద నిండు చూలాలు ప్రసవించి ప్రాణం కోల్పోయిన దృశ్యాన్ని, తల్లిలేక తండ్రి లేక ఏడుస్తూ ఏడుస్తూ ముంజేతుల కళ్ళు తుడుచుకుంటూ మురికి కాలువ ప్రక్కన నిద్రించిన మూడేళ్ళ పసిబాలుణ్ణి, క్షయగ్రస్త భార్య ఇక బ్రతకదని డాక్టరు చెప్పినప్పుడు వణికపోయిన అశక్త చిన్న ఉద్యోగిని, నేను చూశాను మూర్తీభవించిన దైన్యాన్ని, హైన్యాన్ని శవాకార వికారుల్ని. ఈ బాధామయ గాథల్ని వినేదెవరు, పేదల క్షుధార్తి తీర్చేదెవరు. ఇలా చదువుకుంటూపోతే వెంటనే గుర్తుకొచ్చేది.. గుర్తు రావలసింది క్రొత్త నిబంధనలోని (బైబిల్లో భాగం) వాక్యాలు : "దయ గల వారికి దేవుని దయ దొరుకుతుంది", "నిన్ను నీవు ఎలా ప్రేమించుకుంటావో ఇతరులను, పేదవారిని, అలా ప్రేమించు." "అనాథుల్ని, వితంతువులను కష్టాలో ఆదుకో." మానవ కళ్యాణంకోసం సిలువపై ప్రాణాలర్పించిన యేసు జీవిత చరిత్రకూడా వుండే ఆ క్రొత్త నిబంధనకోసం వ్రాయండి (564 పేజీలు) ఉచితంగా పంపిస్తాం.

**నిరీక్షణ**

*ఇదీ అడ్రసు*
*పోస్ట్‌బాక్స్ నెం.608, సీతమ్మధార,*
*విశాఖపట్నం-13.*

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!



'మనసు లోతుల్లోకి దూరి...' పుస్తక రచయిత డా.ఎన్. జయకుమార్ రావును సన్మానిస్తున్న దృశ్యం



కళాభారతిలో...



సాంస్కృతిక కార్యక్రమాల్లో ఓ భాగం

# చాకిరేవు

-ఎడిటర్

## ★ భూమి యెహోవాది... తగవు వీళ్లది

**★ నన్ను చెరపవలెనని భక్తిహీనులు తమనోరు కపటముగల తమనోరు తెరచియున్నారు. వారు నా మీద అబద్ధములు చెప్పుకొనుచున్నారు. నన్ను చుట్టుకొని నా మీద ద్వేషపు మాటలాడుచున్నారు. నిర్నిమిత్తముగా నాతో పోరాడుచున్నారు.**

*(గత సంచిక తరువాయి...)*

అబ్రహాము, ఇస్సాకు, యాకోబులే కాదుగాని దేవుని చిత్తప్రకారం బ్రతికిన వారందరిని గూర్చి దేవుడు తన గ్రంథంలో వ్రాయించి వారిని గూర్చి సమస్త మానవాళికి సాక్ష్యమిచ్చారు. అందును బట్టియైనా వారెంత ధన్యులో మనం గ్రహించాలి.

**★ ఆత్మవిషయమై దీనులైనవారు ధన్యులు; పరలోకరాజ్యము వారిది.**

అయితే ఇక్కడ మీకో ప్రశ్న ఉదయించక మానదు. క్రైస్తవులు భూములు కొనుట తప్పా? ఒప్పా? దీనికి దైవగ్రంథమేమంటుందో చూడాలి మరి.ఎందుకంటే క్రైస్తవులకు బైబిలే ప్రామాణికం!

వ్యాపారాలు, ఉద్యోగాలు లేక మరేవిధమైన ప్రభుత్వానుకూల పద్ధతుల్లో సంపాదించుకొన్న ధనంతో అవసరమైనప్పుడు స్థలాలు ఎవరైనా కొనుక్కోవచ్చు. దీనికి ప్రభుత్వపరంగాను లేక ప్రజల్లోను ఎటువంటి అభ్యంతరం ఉండదు. ప్రభుత్వాన్ని, అధికారుల్ని గౌరవించమన్న లేఖనాన్ని బట్టి మనకది అనుకూలమే. అయితే అక్రమసంపాదనతో అనగా ప్రభుత్వానికి లెక్కలు చూపలేని ధనంతో గాని, మరేవిధమైన రీతిగానైనా సంపాదించిన నిజాయితీ కనబర్చని ధనంతోగాని స్థలాల్ని కొనుటను లేఖనం ఖండిస్తుంది. దేవుని లేఖనమలా ఉంటే నేడు ఆంధ్రాలో అనేక ప్రాంతాల్లో క్రైస్తవ ఆస్తులుగా పేరుబడిన స్థలాల్ని కొందరు కుమ్మక్కై తామే వాటికి హక్కుదారులమని అమ్మకుంటూ కోట్లకు పడగలెత్తుతున్నారని తెలుస్తోంది. ఇప్పటికే ఎన్నో సార్లు వీటిపై అనేక కథనాలు టీవీల్లోను, పేపర్లలోను వచ్చాయి. ఒకనాటి మిషనరీలు క్రీస్తు సేవ కొరకు ఉదారంగా వీటిని ఇస్తే వాటిని సేవకొరకు వినియోగించుటకు ఎవరూ ఆసక్తి కనబర్చక, అమ్ముకొనుటయందే అత్యాసక్తి కనబరుస్తున్నారని లోకం కోడైకూస్తోంది. అమ్ముకొనువారిలో ఒక్కొకరిది ఒక్కొక్క గ్రూపు. ఎవరికి దొరికింది వారు అమ్ముకుంటున్నట్లు వినికిడి. ఇంతకూ కొనుక్కొన్న వారికి వాటిపై అధికారముంటుందా? వారు ఆయా స్థలాల్లో ఏమైనా నిర్మాణాలు చేస్తున్నారా అంటే అటువంటి అవకాశమే కొన్నవారికి లేనట్లు తెలుస్తోంది. ఇక అక్కడనుండి గ్రూపుల్లో ఒకరిపై ఒకరు వ్యాజ్యాలు వేస్తూ కోర్టుల చుట్టూ తిరుగుతూ దేవుడు వారికిచ్చిన విలువైన సమయాన్ని వృధాపరుస్తున్నారని గ్రహించొచ్చు. క్రైస్తవ జీవితాలు సమయానికెంతో విలువివ్వాలి. మనమే కాదుగాని సమయానికి విలువిచ్చు 'వారందరూ' దైవాశీర్వాదాలకు పాత్రలగుదురు. ఈ జీవితం ఎట్టిదో బైబిలు చెప్పుటను బట్టియైనను తెల్సుకోవాల్సిన అవసరం ఉందో లేదో అట్టి క్రైస్తవులు గ్రహించుకోవాలంటున్నారు లేఖన పండితులు. ఓ రకంగా చూస్తే వారు క్రైస్తవులనిపించుకుంటున్నవారే గాని అసలు క్రైస్తవులే కారు అంటున్నారు కూడా.

**★ మీ జీవమేపాటిది? మీరు కొంతసేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరి వంటివారే కారా?**

ఇంత ఖండితంగా బైబిలు చెప్తుంటే లేఖనాలయందు కనీస భయభక్తులు లేనివారే తమ బ్రతుకుల్లో దేవునికివ్వాల్సిన సమయాన్ని దుర్వినియోగపరుస్తారని పండితులు చెబుతారు. క్రైస్తవులమని చెప్పుకొంటూ లోకంలో వ్యర్థంగా సమయాన్ని దుర్వినియోగ పర్చువారు క్రైస్తవులెట్లగుదురు అని ప్రశ్నించు వారికేం జవాబు చెప్తారు? ఆలోచించాలి! స్థలాలను గూర్చి జరుగుతున్న వివాదాలు అనేకసార్లు లోకంలో చర్చలకొస్తుంటే క్రైస్తవులుగా వీరేం సాక్ష్యం నిలబెట్టుకొంటారు. వీరిని క్రైస్తవులుగా ఎవరు గుర్తిస్తారు? వీరి బోధలు ఎవరిని బాగుపరుస్తాయి. క్రైస్తవుల జీవితాలు లోకంలో గొప్పగా కనబడాలి. క్రీస్తుకు సాదృశ్యంగా అన్పించాలి. వివాదాలకు దూరంగా ఉండాలి. 'క్రీస్తుకోసం' వివాదమొస్తే సామరస్యంగా పరిష్కరించు కోవాలి. స్థలాలకోసం, ఆస్తులకోసం వివాదాలు పడుతుంటే వారి జీవితాల్లో క్రీస్తుకొరకు సాక్ష్యాలు ఇంకేం మిగిలుంటాయి?! వివాదాస్పదంగా మారి తమదికాని అనగా తమ పితరులు సంపాదించని ఆస్తుల్ని అమ్ముకొంటూ, ధనవంతులై విలాసంగా జీవిస్తూ, దేవుని సేవ చేస్తున్నామని చెప్పుకొను వారెందరో ఈ మధ్య కాలంలో బయల్దేరినట్లు క్రైస్తవలోకంలో తరచుగా చర్చలు జరుగుతున్నాయి.

(వచ్చే సంచికలో)

ఇప్పుడు వెబ్‌సైట్‌లో... క్రైస్తవనాడు www.christavanaadu.com

# ఓ కాపరీ నీవేం చేస్తావ్?! : బిషప్ డా. ఇమ్మానుయేలు రెబ్బా




<u>*అక్టోబర్2, విశాఖ :*</u> స్థానిక వైయంసిఏ హాలులో బిషప్ ఇమ్మానుయేలు రెబ్బా (డైరెక్టర్ ఐ.ఆర్.ఇ.ఎఫ్., రేపల్లె) కాపర్ల కూటమి ఏర్పాటు చేసారు. సుమారు 1200 మందికి పైగానే కాపర్లు హాజరైయుండొచ్చు. కూటమి ఏర్పాటు స్థానిక క్రైస్తవనాయకులు ప్రొఫెసర్ అబ్రహాము చేసారు. పర్యవేక్షణా ఆయనే చేసారు. బిషప్ ఇమ్మానుయేలు రెబ్బా ఉదయం నుండి సాయంత్రం వరకు యోనా గ్రంథం నుండి యోనాను గూర్చి వివరించారు. యోనా దేవుని మాటకు వ్యతిరేకంగా పారిపోయాడని అభివర్ణించారు. అయినా సరే దేవుడు ఆయనను బలంగా వాడుకొన్నాడు. ఓ విధంగా చెప్పాలంటే దేవుని మాటకు ప్రకృతి లోబడుతుంది. అందున్న సమస్తము లోబడుతున్నాయని మనం గ్రహించాలని చెప్పారు. అందువల్లే యోనా తిమింగళం కడుపులోనున్నా చేపకు ఆహారంగా మారలేదు. అంటే దానర్థం దేవుని మాటకు లోబడి ఆ చేప ఆ మూడు రోజులూ ఉపవాసం చేసిందని మనం ఎరగాలి. కాబట్టే ఆయన చేపకు ఆహారంగా మారలేదని సులువుగా గ్రహించగలం. ఇలా మనలోనున్న అనేక కాపర్లు దేవుని మాటలకు లోబడి జీవించాలి. మన చుట్టూ ఉన్నా అనేకులు ఇంకా ప్రభువును నమ్మనివారిగా ఉన్నారు. ఆ శాతము సుమారు 97% అని సాధారణంగా చెపుకుంటాం. వారంతా నశించిపోతున్నారని మనలో అనేకులు ప్రకటిస్తుంటారు. మరి వారిని రక్షించడానికి ఎంతమంది కాపర్లు ప్రయాసపడుతున్నారన్న ప్రశ్నకు ఎవరికి వారే సమాధానమివ్వగల స్థితిలో ఉండాలి. నీ చుట్టూ అనేక మంది నశించిపోతుంటే వారిని రక్షణలోకి నడపక చూస్తూ ఊరుకుంటే.. ఆత్మల భారం లేకుంటే నీ ప్రయాస వ్యర్థమే. ఓ కాపరీ నీవెంత మందిని రక్షించబడానికి ప్రయాసపడ్డావ్? నీ లెక్కెంత? నీవేం చెప్తావ్? అని దేవుడు ప్రశ్నిస్తే? ఆలోచించండని బిషప్ డా. ఇమ్మానుయేలు రెబ్బా కాపర్లను సూటిగా ప్రశ్నించారు.యోనా వలే మీరు ఉన్నారేమో సరిచూచుకోండి. యోనా వలే పరిపోతున్నారేమో గ్రహించుకోండి. మీరు సేవలోకొచ్చి ఎంత కాలమైంది? ప్రభువు పరిచర్య ఏ విధంగా చేస్తున్నారు? మొదలగు విషయాలు ఎప్పటికప్పుడు పరీక్షించుకొంటుండాలి. అలాంటి వారికి దేవుడే సహాయకుడై నడిపించుకొంటాడు. ఇలా యోనాను గూర్చి వివరిస్తూ కాపర్లను అనేక రకాలుగా బిషప్ డా. ఇమ్మానుయేలు రెబ్బా వివరించారు. కూటమి ఆద్యంతం ఓ క్రమంలో జరిగింది. పాల్గొన్న కాపర్లకు ప్రేమ విందుతో పాటు ట్రావెలింగ్ ఇచ్చారు. చివర్లో నాటి కూటమిపై తమ అభిప్రాయాలు





వెలిబుచ్చమని నిర్వాహకులు కాపర్లను కోరారు. అయితే ఆ అవకాశాన్ని కొందరు వ్యక్తిగత గొప్పలకు పోయేందుకు వాడుకొన్నారు. అక్కడి సందర్భాన్ని బట్టి వాక్యం తమనెంతగా బలపర్చిందో చెప్పాల్సిన కాపర్లు తమ వారికి భజన చేయుటకు వాడుకొన్నారు. ఇకపైనైనా కాపర్లను వేదికపైకి పిలిచేటప్పుడు నిర్వాహకులు తగు జాగ్రత్త వహించుట మంచిదని కొందరు చర్చించుకొన్నారు. వేదికపైకి వెళ్లిన వారు కూడా ఆ సమయాన్ని దైవ చిత్తానుసారంగా సద్వినియోగం చేసుకొనుటకు ఉపయోగించుట వారికి ఆశీర్వాదమని అట్టివారు ఎంత వేగంగా గుర్తిస్తే అంతమంచిదన్న వారూ లేకపోలేదు. వీటన్నింటినీ గమనించుకొంటూ రాబోవు రోజుల్లో బిషప్ డా. ఇమ్మానుయేలు రెబ్బా సేవ ఇంకెంత ఘనంగా జరుపుతారో చూడాల్సిందే.

# రెవ.డా. ఎం.ఎ.పాల్ ఆత్మీయ పుట్టిన రోజు



పాస్టర్ రక్షణానంద్ మరియు పాల్గొన్న వారు

***అక్టోబర్ 7, విశాఖ :*** రెవ.డా.ఎం.ఎ.పాల్ ఆత్మీయ పుట్టినరోజు క్రైస్ట్ చర్చిలో జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతోబాటు కొందరు కాపర్లు, విశ్వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంలోనే ఆయన అల్లుడైన రెవ.వరప్రసాద్ ఆధ్వర్యంలో నడిపింప బడుతున్న జీయోను బైబిలు కాలేజీలో విద్యాభ్యాసం ముగించిన విద్యార్థులను పరిచయం చేసారు. వారికోసం ప్రార్థించారు. రెవ. వరప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఈ కాలేజీలో 150 మంది వరకు తర్ఫీదు పొందినట్లు చెప్పారు. ప్రస్తుతం 21 మంది తర్ఫీదు పొందారని వారిలో 12మంది స్త్రీలే ఉన్నారని చెప్పారు. తదనంతరం ప్రేమవిందు ఏర్పాటు చేసారు. కార్యక్రమాన్ని ఆద్యంతం స్థానిక పెంతెకోస్తు సంఘ కాపరి రక్షణానంద్ ఓ క్రమంలో నడిపారు.




రెవ.డా.ఎం.ఎ. పాల్

### యలమంచిలి సెంటినరీ బాప్టిస్టు సంఘాధ్వర్యంలో


# ఉజ్జీవ ఉపవాస ప్రార్థనాకూడిక





వృత్తంలో సంఘం తరుపున సహాయం పొందిన సహోదరి

***అక్టోబర్ 6, యలమంచిలి :*** రెవ.డా. ఎన్. కృపారావు (విశాఖ) ప్రారంభ ప్రార్థనతో ఉజ్జీవ ఉపవాస ప్రార్థనా కూడిక స్థానిక ఆంధ్రసెంటినరీ బాప్టిస్టు ఆలయంలో ప్రారంభమైనది. సంఘకాపరి రెవ. ఇశ్రాయేలు రాజు, రెవ.అల్లు జాన్ , కార్యదర్శి కె. సామ్యూల్ వరుసగా ప్రార్థనలు చేసారు. తదుపరి యలమంచిలి బాప్టిస్టు ఫీల్డ్ సంఘములనుండి రెవ. ఎం.సాల్మన్ సతీష్ (పెద గుములూరు), రెవ. శేషగిరిబాబు (పెద తీనార్ల), రెవ. యల్ల కిషోర్ కుమార్ (నక్కపల్లి), రెవ.బి. షిమియోన్ (కొత్తపాలెం), రెవ.కె. ప్రేమ్ కుమార్ (కుమ్మరాపల్లి), పాస్టర్ ఎస్. అగస్టీన్ (యలమంచిలి), రెవ. చార్లెస్ ఫిన్నీ (మన్నా మినిస్ట్రీస్, యలమంచిలి) ఈ కూడికలో ప్రార్థన చేసిన వారిలో ఉన్నారు. యలమంచిలి బాప్టిస్టు ఫీల్డ్ సంఘముల, ఇతర సహవాస సంఘముల మరియు స్థానిక సంఘ విశ్వాసులు ఈ ప్రార్థనల్లో ఏకీభవించి ప్రార్థించిరి. ప్రార్థనాంశములుగా దేశముకోసం, సంఘాల కోసం అనేక విషయాలు పొందుపర్చి ప్రార్థించారు. ఈ కూటమి ప్రారంభంనుండి చివరివరకు ఆద్యంతం దేవుని ఆత్మ బలంగా వాడబడిందని ప్రార్థనల్లో పాల్గొన్న వారు సంతోషం వెలిబుచ్చారు. మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ. యేసురాజు పాల్గొన్నవారిలో ఉన్నారు. ఈప్రార్థనల్లో సంఘపెద్దలు, స్త్రీల సమాజంవారు, యవ్వన సమాజంవారు పాల్గొన్నారు. సంఘాధ్యక్షులైన టి.మోజెస్, కార్యదర్శి కె. సామ్యూల్ , కోశాదికారి ఎన్. చిన్నారావు పర్యవేక్షణలో ఈ ప్రార్థనా కూటమిని విజవంతంగా జరిగిందని పాల్గొన్న వారందరూ భావించారు. ఈవిషయం తనకెంతో ఆనందంగా ఉందని యలమంచిలి సెంటినరీ బాప్టిస్టు సంఘ ముఖ్య సలహాదారులైన టి.డి.యస్. కుమార్ చెప్పారు. తమ సంఘం తరుపున ఇటువంటి కార్యక్రమాలు అనేకం దేవుని మహిమార్థం జరుపుతుంటామని ఆయన చెప్పారు. సంఘం తరుపున అక్కరతలు గల వారికి అవశరాన్ని బట్టి తగు సహాయం అందిస్తుంటామని చెబుతూ ఈ సంవత్సరం కూడా అలాంటి సహాయాలు చేసామని ఆయన క్రైస్తవనాడుకు చెప్పారు.



Rokkam Raju
SHARON SERVICES
REPUTED CHRISTIAN DESIGNERS & PRINTERS
HYDERABAD
CALL : 9247859435, 9705211609



బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్భోధకులకు చెక్ పెట్టే....?!

**'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'**

# మీరింకనూ గ్రహింపకున్నారా?

(గత సంచిక తరువాయి...)

యేసుక్రీస్తు తన శిష్యులతోను, ఇతరులతోను పదేపదే 'మీరు చదువలేదా?' 'గ్రహింపకున్నారా?' అని ప్రశ్నించారంటే దానర్థం వారు చదలేదని కాదు సుమా! వారు చదివారు గాని ఆయా లేఖన భాగాల భావాన్ని గ్రహించలేదని మనమెరగాలి. అందును బట్టి మనమైనా లేక **ఎవరైనా తామెన్ని సార్లు గ్రంథాన్ని చదివారన్నది ముఖ్యం కాదు.**

చదివిన దాన్ని, దాని భావాన్నిఎంతగా గ్రహించామన్నదే **ప్రాముఖ్యం. కాబట్టి బైబిలును అన్నిసార్లు చదివాం, ఇన్ని సార్లు చదివాం అన్ని నెంబర్లు చెప్పకుంటే ప్రయోజనం లేదని లేదని గ్రహించండి. అలా చెప్పుకున్నంతమాత్రన దేవుని (వాక్యం)లో ఎవరూ ఎదగలేరు! ఘనులవలేరు!! చదివిన లేఖన భాగాలను బైబిల్లోనే గల అందుకు సంబంధించిన భాగాలతో జతచేసుకొంటూ సంపూర్ణంగా భావం బయల్పడేవరకు పరిశీలించాలి. అపుడే ఆయా విషయాల్లోగల దేవుని ఉద్దేశాలు 'ఎవరికైనా' సుళువుగానే అర్థమౌతాయి.** ఆయన కాడి ఎంతో సుళువని ప్రభువే చెప్పారు. లేఖనాలు ఎవరో కొందరికే అర్థమౌతాయి, దానికెంతో పెద్ద చదువుండాలి, బోధకులంతా గొప్పోళ్లు, వారికే అర్థమౌతాయి అన్న భ్రమలో ఎవరూ ఉండక్కర్లేదు. **దేవుని వాక్యం అందరిది.** అది చదివితే కాదు గాని గ్రహించుటకు పరిశీలిస్తూ శ్రమిస్తే అట్టి వారందరికి అర్థమౌతాయి. ఎందుకంటే వారు 'వివేకం' కలిగి దేవుని (వాక్యాన్ని) వెతుకువారని దేవునికి తెలుసు. అందుకు అవసరమైన పరలోక జ్ఞానాన్ని ఆయన తన 'పరిశుద్ధాత్మ' ద్వారా వారందరికీ బయల్పరుస్తూనే ఉంటారు. ప్రియులారా! మీరు కూడా లేఖనాలను గూర్చి ఈలాగునే ఆలోచించాలని నా ఆశ. **లోకంలో ఎవర్నో గొప్పవారని తలంచి మీరెందుకూ పనికిరానివారన్న ఆలోచనలో జీవించకండి.** మీలో అట్టి వారుంటే కనీసం ఇది చదివినప్పటినుండైనా లేఖనాలను 'గ్రహించాలని' నేను మరెక్కువగా కోరుతున్నాను. అపుడు దేవుడే(వాక్యమే) మిమ్మల్ని గొప్పజేస్తారు. ఇది నా భరోసా! ఇందుకు లేఖనాలే ఆధారం. అనేకుల జీవితమే సాక్ష్యం.

**★ జనసమూహములను పిలిచి - మీరు విని 'గ్రహించుడి'**

యేసుక్రీస్తు పలికిన లేఖనాన్నే పైన మీరు చదివారు. కాబట్టి విన్నదైనా చదివినదైనా గ్రమించుట ముఖ్యమన్నది మనమెరగాలి. అదే వరవడిలో తన శిష్యులు ఆయన్ని అక్కడి సందర్భాన్నిబట్టి చెప్పబడిన ఉపమానాన్ని గూర్చి వివరించమని అడిగితే ప్రభువు వారిని **మీరును ఇంతవరకు అవివేకులైయున్నారా?** అన్నట్లును చదవగలం. కాబట్టి గ్రహించని ప్రతివారూ అవివేకులే. దేవుని (వాక్యాన్ని) వెతకాలంటే వివేకులై ఉండాలంటోంది దేవుని గ్రంథం.

**★ 'వివేకియై' దేవుని వెదకువాడు కలడేమో అని యెహోవా ఆకాశమునుండి చూచి నరులను పరిశీలించెను.**

కాబట్టి క్రైస్తవులైన వారందరూ తమకున్న అవకాశాలను, పరిధులనుబట్టి దేవుని (వాక్యాన్ని) ఎరుగుటకిష్టపడాలి. దేవుని దృష్టిలో అందరూ సమానులే! తరతమబేధాలు మనలోనే. దేవుని వెదకుటయందు మనం కనబర్చే ఆసక్తే మనల్ని లోకాన గొప్పగా చూపుతూ ఘనపరుస్తుందనుట నమ్మదగింది. అట్టి వారిలో నేనూ ఉన్నానన్న సంతోషమే నాకెంతో ఆదరణ. ఆదరణే నాతో పాటు శ్రమించే దేవుని జతపనివారలకు, క్రైస్తవనాడులో విత్తి సహకరిస్తున్న అనేక కుటుంబాలకు, సహచరులకు, బంధువులకు, నా భార్యాబిడ్డలకు, వారి బిడ్డలకు ఆశీర్వాదం. ఎందుకనగా మనమంతా కలిస్తేనే దేవుని కుటుంబం. లోకంలో మనకు కుటుంబస్థుల్ని దేవుడిస్తే... దేవుని కుటుంబాన్ని కూర్చే భాగ్యం దేవుడు మనకిచ్చారు. అందుకు 'దేవునికి స్తోత్రము'. మనకివ్వబడిన అట్టి ధన్యతను లోకంలో జీవించేంత వరకూ కాపాడుకొనేందుకు అహర్నిశలు శ్రమించాలి. అందకు తగ్గ సహాయం పొందేట్లు దేవుని వేడాలి. - ఆమెన్.

## మేఘసందేశం

ఒక మేఘం వచ్చింది :

ఇశ్రాయేలీయుల కానానుయాత్రలో- పగటిమేఘస్థంభమై -
రాత్రివేళ వెలుగిచ్చు అగ్నిస్థంభమై- నడపించింది.

ఒకమేఘం నిలిచింది :

సీనాయి కొండపై - యెహోవా మహిమ -
కొండ శిఖరాన నిలిచింది
దానిలోనుండి మోషేను పిలిచెను - దేవుడు

ఒక మేఘం వెలసింది :

ఇంద్రధనస్సుగ - దేవుని నిబంధనకు గుర్తుగ
జలప్రళయంతో జీవరాసులకిక అంతంలేదని...

ఒక మేఘం పలికింది :

ఈయన నా ప్రియ కుమారుడు ఈయన యందు
నేనానందించుచున్నాను అని యేసు గూర్చి!

ఒక మేఘం కొనిపోయింది :

పునరుత్థానుడైన - మన ప్రభుని -
తండ్రి కుడి పార్శ్వాన చేర్చింది

ఒక మేఘం వస్తుంది!! :

మేఘారూఢుడై వస్తాడు ప్రభువు - ప్రధాన దూత -
శబ్దంతో - మనలను కొనిపోవ!



సహోదరి
**వివేకవతి. జో**
విజయనగరం

## అవునా? కాదా?



డి. సోలోమోన్ రాజు
విశాఖ

కొంతమంది కులమత బేధాలు వద్దంటారు. కానీ తమ కుటుంబీకులకు, బంధువులకు, వివాహ, తదితర విషయములలో తమ కులము, అంతస్తు, హోదా సహవాసము గలవారే కావాలంటారు. క్రీస్తునందున్న వారు నూతన సృష్టి అంటూ పైకి చెప్తూ లోపలంతా లోకాచారములపైనే దృష్టి పెడతారు. మరికొంతమంది తమ కుటుంబీకులకు లేదా తమకు విధేయులైనవారికి మాత్రమే సహకరిస్తూ వారిని అనేకులకు పరిచయం చేస్తారు. మిగతా వారి విషయం మాత్రం పట్టించుకోరు. ఇదెంతవరకు న్యాయం?

**ఇప్పుడు వెబ్‌సైట్‌లో... క్రైస్తవనాడు**
**www.christavanaadu.com**

ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవనాడును చదివేందుకు ఇప్పుడు వీలుంది. కాబట్టి మీ వారికి ఈ వెబ్‌సైట్‌ను పరిచయం చేస్తే దేవుని వాక్యంలో బలంగా ఎదిగేందుకు ఓ స్నేహితునిలా ఉంటుందన్నది మా నమ్మకం. పరిచయం చేస్తారుకదూ..!

Nanajee CELL : 9885606097
NEW 0866-6626649
COLOURS
DIGITAL SIGNS
Flex Banners Front light flex Back light flex Vinyl Publicity boards
Specialist in
Publicity Balloons Funny Costumer Inflatables
27-18-92, Ganesh Complex, 1st Floor, Congress Office Road, Near Hotel Nataraj Complex, Governorpet, Vijayawada- 520002. E-Mail : nanaji_ads@Yahoo.co.in

# తెలుసుకుందాం!

**★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును**



❖ పుట్టిన పద్దెనిమిది వారాల తరవాత చిన్న పిల్లలకు వేలి ముద్రలు ఏర్పడతాయి.

❖ సంవత్సరానికి నలభై వేల స్కూలు బస్సులు తయారవుతున్నాయి.

❖ స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ చూపుడు వేలు ఎనిమిది అడుగులు ఉంటుంది.

❖ మనుషులకు ఎడమ చేతివాటం ఉన్నట్టే... పిల్లులకూ ఉంటుంది. అవి దేనికైనా ఎడమకాలునే ఉపయోగిస్తాయి.


❖ టైగర్ షార్క్ పిల్లలు తల్లి కడుపులో ఉన్నప్పుడు ఒకదానితో ఒకటి పోట్లాడుతాయి. ఆ కొట్లాటలో ప్రాణాలు నిలుపుకున్నవే బతికి బయటపడతాయి.

❖ అమెరికాలో ప్రతి సంవత్సరం 30 మిలియన్ల ప్రజలు ఏదో ఒక 'ఫ్లూ' బారిన పడుతున్నారని అంచనా.

❖ చీమలు తొంభై రోజులు బతుకుతాయి.



❖ 107.6 డిగ్రీల జ్వరం వస్తే మెదడు చిట్లిపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.



❖ కనుగుడ్డు ఒక ఔన్స్ బరువుంటుంది

❖ 1967 సవంత్సరంలో మొదటి సారి గుండె మార్పిడి ఆపరేషన్ విజయవంతం అయింది. ఈ ఆపరేషన్ దక్షిణాఫ్రికాలోని కేప్ టౌన్‌లో జరిగింది.

❖ ఒలింపిక్ టార్చ్ మూడు పౌన్ల బరువు ఉంటుంది.



కరాటే అనే పదానికి అర్థం 'నిరాయుధుడు'

❖ పక్షుల కళ్లు వాటి తలలో యాభై శాతం భాగాన్ని ఆక్రమిస్తాయి. అదే మనకైతే కేవలం ఐదు శాతమే.

❖ ప్రపంచ వ్యాప్తంగా సింకుల్లో, బాత్‌రూమ్‌లో శబ్దం లేకుండా కారిపోయే నీరు (సరిగ్గా బంద్ చేయనప్పుడు కారిపోయే నీరు) రోజుకు 200 గ్యాలన్లు ఉంటుంది.

❖ మొదటి ఎలిజబెత్ రాణికి ఉన్న ఒక విచిత్రమైన వ్యాధి వలన ఆమె రోజాపూలను చూచినప్పుడు తెగ భయపడేదట.

❖ పదమూడో శతాబ్దం వరకు యుక్త వయసులో ఉన్న వారందరినీ 'girl' అనే పిలిచేవారట. అది ఆడయినా, మగ అయినా.

❖ కళ్లు కనిపించని ఊసరవెల్లి సైతం తను ఉన్న ప్రదేశానికి అనుగుణంగా రంగులు మార్చేయగలదు.

❖ మామూలుగా పడుకునే కంటే టీవీ చూస్తూ పడుకున్నప్పుడు శరీరంలో అధిక క్యాలరీల శక్తి ఖర్చవుతుందట.

పురుషుల జీవితకాలంలో ఐదు నెలలు గడ్డం గీసు కోవటానికే సరిపోతుందట!



# CBCNC ఆస్తులమ్ముకున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి : ఆర్.ఎస్. జాన్



***అక్టోబర్ 15, విజయనగరం :*** స్థానిక సిమ్స్ సెంటినరీ బాప్టిస్టు చర్చిలో ఎల్డర్స్ పీస్ మీటింగు జరిగింది. అనేక జిల్లాలనుండి బాప్టిస్టు సంఘ నాయకులు పాల్గొన్నారు. సిబిసియన్‌సి ఆస్తుల పరిరక్షణకై అందరం కలిసి కట్టుగా ఉపక్రమించాలని నిర్ణయించారు. సిబిసియన్‌సి చరిత్ర అందున్న డొల్లతనాన్ని కూడా చర్చించారు. ఇకపైనైనా అందరూ ఐకమత్యంతో వ్యవహరించాలని అందుకోసమే ఈ పీస్ మీటింగు దోహద పడగలదని భావించారు. ఇప్పటివరకు జరిగిన వాటిపై చర్చించారు. ఆస్తులు అమ్ముకున్న వారిపై ఇంతవరకు ఎక్కడా క్రిమినల్ కేసులు నమోదు అవలేదని సంఘమిత్ర ఆర్.ఎస్. జాన్ తెలిపారు. అందువల్ల వారిపై ఇకముందు క్రిమినల్ కేసులు నమోదు చేసి, అవసరమైతే సిబిఐ ఎంక్వైయిరీ జరిపించాలన్నారు. అందుకు మనవంతుగా మనం ఉద్యమించాలని పిలుపిచ్చారు. లోగడ విశాఖలో గల 'హిల్‌క్రెస్ట్' ఆస్తులు అమ్మినవారిపై వాటిని కొన్నామన్న బొంబాయి పార్టీవారు నమోదు చేసిన కేసులు మనకు సహకరిస్తాయి.





అలాగే అనేకచోట్ల క్రైస్తవ ఆస్తులు అమ్మిన వారందరిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోనేందుకు మనమంతా ముమ్మరంగా ప్రయత్నించాలని సంఘమిత్ర ఆర్.ఎస్. జాన్ పిలుపిచ్చారు. ఈ పీస్ మీటింగులో పాల్గొన్న బాప్టిస్టు సంఘాల నాయకులు ఆస్తులు, వాటికోసం తగువులాగుకోనే పెద్దలను గూర్చి వివరించారు. అటువంటివారు తమ సొంతాదిక్యతలకై ప్రాకులాడారే గాని సంఘానికి మేలుకరంగా లేరని నిర్వర్థంగా వారి ప్రవర్తనలను ఖండించారు. బాప్టిస్టు సంఘాల నాయకులందరూ ఒకే వేదికపై ఐక్యంగా అందరికీ కన్పడేట్లు రాబోయే జనవరిలో 'మహాసభ'ను ఏర్పాటుచేయాలని ఉందని సంఘ మిత్ర ఆర్.ఎస్. జాన్ చెప్పారు. అందుకు అందరూ అంగీకరించారు. వక్తలు తెలియజేసిన అభిప్రాయాలు అనేక నాయకులను తుర్వారబట్టాయి.

**రాబోవు క్రైస్తవనాడుల్లో ఆయా వ్యక్తులు, వారు చేసిన నిర్వాకాలు తద్వారా క్రైస్తవ ఆస్తులకు కలిగిన హాని సంపూర్ణంగా వివరించేందుకు ప్రయత్నిస్తాం. మీకు తెలిసిన వివరాలు కూడా వీలుంటే మాకు తెలపాలని బాప్టిస్టు సంఘనాయకులను కోరుతున్నాం. -ఎడిటర్**

**క్రైస్తవనాడు వార్తపై పాస్టర్ డానియేల్ గాంధీ వివరణ!**

గత క్రైస్తవనాడులో వచ్చిన వార్తపై పాస్టర్ డానియేల్ గాంధీ తన వాదన క్రైస్తవనాడుకు విన్పించారు. ఆ వివరం వచ్చే సంచికలో....

పైనున్న వారు ఎల్డర్స్ పీస్ మీటింగ్‌లో పాల్గొన్న సిబిసియన్‌సి నాయకులు.

### తూ.గో. జిల్లా బెండపూడిలో

## రెవ.డా. డేవిడ్ కిరణ్ కుమార్ (అడ్డురోడ్డు) ముఖ్య ప్రసంగీకులుగా

# యేసుక్రీస్తు రక్షణ సువార్త మహా సభలు

**రెవ.డా.బి.డేవిడ్ కిరణ్‌కుమార్ తూ.గో. జిల్లా బెండపూడిలో దేవుని గూర్చి ప్రకటించిన అనేక విషయాలు క్రైస్తవనాడు పాఠకులకు శీర్షికగా తదుపరిసంచికల్లో ఇచ్చేందుకు ప్రయత్నిస్తాం. -ఎడిటర్**

***అక్టోబర్ 13, బెండపూడి :*** స్థానిక బేతేల్ బాప్టిస్ట్ చర్చి కాపరి రెవ.బి.ఆర్.బెంజిమాన్ ఆధ్వర్యంలో 11,12,13 తేదీల్లో యేసుక్రీస్తు రక్షణ సువార్త మహా సభలు జరిగాయి. ఈ సభల్లో ప్రసంగించేందుకు విశాఖజిల్లా అడ్డురోడ్డులో గల క్రైస్ట్ సాల్వేషన్ చర్చి కాపరి రెవ.డా. బి.డేవిడ్ కిరణ్ కుమార్ ఆహ్వానించబడ్డారు. సువార్త సభ బహిరంగ ప్రదేశంలో నిర్వహించుట ఇప్పటివరకు బెండపూడిలో జరగలేదని స్థానికులు చెప్పారు. కాపరి రెవ. బి.ఆర్. బెంజిమాన్ తన దర్శనం ప్రకారం ఈ సభలను జరిపామన్నారు. గత 15 సంవత్సరాల నుంచి అనుకున్న ఈ కార్యక్రమం ఇప్పటికి జరిగిందని ఆయన సంతోషంతో చెప్పారు. బెండపూడి గ్రామం చరిత్రలో పేరెన్నికగల గ్రామమే. ఈ గ్రామంలో సువార్త చేయుట ఎంతో కష్టంతో కూడుకున్నదని కాపరి చెప్పారు. అనేక శ్రమలకోర్చి ప్రభువు పరిచర్యను ఈ ప్రాంతంలో బలోపేతం చేసామని కాపరి కుటుంబం సంతోషం వ్యక్తపర్చారు. స్థానిక యూత్ ఎంతో సహకరించారు. ఓ క్రమంలో పాటలు పాడి ఆహూతులను ఆహ్లాదపర్చారు. కాపరి బి.ఆర్. బెంజిమాన్ ప్రయాస యూత్‌ను చూస్తే తెలుస్తోందని విశ్వాసులు సాక్ష్యమిచ్చారు. అందుకు తగ్గట్లుగానే యువకుడైన రెవ. డా. డేవిడ్ కిరణ్‌కుమార్ తన ప్రసంగంలో ఉదయకాల సమయాన చర్చిలో యూత్‌ను ఉత్సాహ పరిచారు. ప్రభువునందు బలపర్చేందుకు యువతకు అనేక లేఖన సాక్ష్యాలు ఉపమానాలతో బోధించారు. రాత్రి పూట కూడా ప్రసంగంలో గల గాంభీర్యతతో విశ్వాసులనే గాక గ్రామ ప్రజలను ఆకట్టుకొన్నారు. ఆలోచింపజేసారు. ఆయా ప్రసంగాలను బట్టి గ్రామస్తులు ఎటువంటి అభ్యంతరాలు వ్యక్త పర్చక సభలు సక్రమంగా జరిగేట్లు తమ వంతు సహకారం అందించారు. స్థానిక నాయకులు, పెద్దలు మూడవ దినాన వేదికనలంకరించారు.వారిని కాపరి రెవ.బి.ఆర్. బెంజిమాన్ మరియు వారి కుటుంబస్థులు తగిన విధంగా సత్కరించారు. ఎక్కడైనా కాపర్లెవరైనా ఈ విధంగా తామున్న ఊరిలో అందరితో కలిసిపోతూ వారికి సువార్త అందిస్తూ ప్రభువు పరిచర్య ఘనంగా జరిగించవచ్చు అన్న సాక్ష్యానికి రెవ.బి.ఆర్. బింజిమాన్ కుటుంబమే ఓ ఉదాహరణ అంటూ ఆ సంఘ విశ్వాసులు సాక్ష్యం పలికారు.






**ఓ నాయకుడు గతించి అప్పుడే సంవత్సరమైందా?!**




**అడ్డురోడ్డు క్రైస్ట్ సాల్వేషన్ చర్చి వ్యవస్థాపకులు, సీనియర్ పాస్టరైన బి.జె.వి. ప్రసాద్ గారు ప్రభువు నందు నిద్రించి ఈ 17కు సంవత్సరమౌతుంది. ఈ 17న జరిగే కార్యక్రమం తదుపరి క్రైస్తవనాడులో ఇస్తాం. ఈయన రెవ.డా.డేవిడ్ కిరణ్ కుమార్ గార్కి తండ్రి గారు. -ఎడిటర్**





Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 3-178, 5th Lane, Adarsh Nagar, Visakhapatnam - 530 040, Andhra Pradesh.
Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20